# కూడారి తిరుపాలుకు సేవా రత్న అవార్డు



మార్కాపురం జిల్లా ప్రతినిధి, సింహగర్జన (ముత్యాల నరేష్ రెడ్డి) జనవరి 27: నెల్లూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సభ్యుడు సమాజ శ్రేయస్సు కోసం మానవత్వంతో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్న సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కూడారి తిరుపాలు సేవలను గుర్తించి నెల్లూరు జిల్లా సేవారత్న పురస్కారంను కలెక్టర్ హిమాన్సు శుక్లా చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సభ్యులు, పట్టణ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

# స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ చేసిన అంబవరం సర్పంచ్




మార్కాపురం జిల్లా ప్రతినిధి, సింహగర్జన (ముత్యాల నరేష్ రెడ్డి) జనవరి 27 : మార్కాపురం జిల్లా అంబవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంబవరం సర్పంచ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ షరీఫ్ సమక్షంలో పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# సేవల్లో రత్నంలా మెరిసి ప్రశంసల పరంపరలో స్టాఫ్ నర్స్ రత్నకుమారి




కాకినాడ, సింహగర్జన ప్రతినిధి, జనవరి 27 : సాధారణ దిగువ మధ్య తరగతి కుటుంబం. అయినా తన కుటుంబంలోని వారు ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగడం చిన్ననాటి నుండి చూసిన నేపథ్యం. వెరసి చదువుపై చిన్నప్పటి నుండి ఏకాగ్రతను పెంచింది. ప్రభుత్వ ఆరోగ్య శాఖలో నర్స్ గా విధుల్లోకి చేరి, అప్పటి ప్రభుత్వాలు చేపట్టిన మనజాగృతి కార్యక్రమాల్లో ఉత్తమమైన సేవలు కనబర్చడంతో 2002లో అప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జనార్ధన రెడ్డి చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. అలాగే ఏటిమొగలో జరిపిన లెప్రసిపై అవగాహన, నివారణ కార్రక్రమానికి గాను డి.ఎం.అండ్.హెచ్.వో వారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని, కె.పి.పురంలో 2009లో కుటుంబ నియంత్రణ, ఏఎన్ఎంగా 2010, 2012లో వ్యాధి నిరోధక టీకాల అమలులో టార్గెట్ పూర్తి చేయడంతో వరుసగా ఉత్తమ సేవలకుగాను గుర్తింపు పొందుతూ వచ్చారు. 2023లో పదోన్నతి పొంది స్టాఫ్ నర్స్ గా కాకినాడ జి.జి.హెచ్ లో బాధ్యతలు చేపట్టాక అనేక మంది సామాన్యులకు తన వంతు వైద్య సేవలు అందించడంలో ముందున్నారు. నిరంతరం మానవ సేవలో పునీతులు అవుతూ ఉత్తమ సేవలకు గాను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. 2026లో రాజమండ్రి జి.జి.హెచ్ లో ఏఎన్ఎంగా విధులు నిర్వర్తిస్తున్న ఐ.రత్నకుమారి 2026లో కూడా ఆమె చేసిన అపురూపమైన సేవలకు గాను ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకోవడం అభినందనీయం. ఏం.ఏ మరియు జి.ఎన్.ఎం విద్యా అర్హతలు కలిగిన రత్న కుమారి కూటమి ప్రభుత్వంలో కూడా తన అపరిమిత సేవా గుణాన్ని పరిమళింపజేసి, మరింతగా సామాన్యుల చెంతకు చేరని సేవలను అందివ్వాలని కోరుకుందాం.

# తులసిని పరామర్శించిన జనసేన నాయకులు



తాళ్ళరేవు, సింహగర్జన ప్రతినిధి, జనవరి 27 : తాళ్ళరేవు మండలం గాంధీ నగరంలో గీసాల నాని భార్య తులసి గత కొంత కాలంగా గుండె వ్యాధితో బాధపడుతూ అనేక ఆసుపత్రులలో వైద్యం చేయించుకోగా ఏమీ నయం కాకపోగా వ్యాధి తీవ్రత పెరిగింది. పరీక్షలు చేసిన డాక్టర్లు ఆపరేషన్ చేయాలని, దానికి సుమారు రెండు లక్షల వరకు ఖర్చు అవుతుందని చెప్పారు. తమ వద్ద అంత డబ్బులు లేవనీ ఇప్పటి వరకు అప్పులు చేసి వైద్యం చేయించామని, ఏమీ చేయలేని స్థితిలో కుటుంబం సభ్యులు బాధపడుతుండగా ఈ విషయం తెలుసుకున్న జనసైనికులు విషయాన్ని ముమ్మిడివరం శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజుకి తెలియజేయగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలియజేయగా తిరుపతి శ్రీ పద్మావతి హార్ట్ కేర్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.1,75,000 గ్రాంట్ విడుదల చేశారు. ఆమె ఆరోగ్యంగా ఇంటికి తిరిగి వచ్చిన సందర్భంగా ఆమెను జనసైనికులు పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులు జనసేన నాయకులకు, శాసనసభ్యులకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం పది కాలాలపాటు పాలనలో ఉండాలని, నిరుపేదలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు వీళ్ళ వీర ఆదినారాయణ (వీర), మండల జనసేన అధ్యక్షుడు అత్తిలి వీర వెంకట సత్యనారాయణ (బాబురావు), కార్యదర్శి మత్తుర్తి సత్య మణికంఠ, సుందరపల్లి సత్యనారాయణ, ఎలిపే నాగేశ్వరరావు, పుణ్యమంతుల సత్తిబాబు, కొత్తర ధనుంజయ, పాతాబత్తుల రాంబాబు, పోతుల రాజు తదితర జనసైనికులు పాల్గొన్నారు.

# డాక్టర్ పదిలంకు "భారత్ రత్న ఐకాన్ అఫ్ ఇండియా అవార్డు"




అన్నవరం, సింహగర్జన ప్రతినిధి, జనవరి 27 : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు పదిలం బెన్నబాబు గత కొన్ని దశాబ్దాలుగా వైద్య రంగంలో అనేక సేవలు అందిస్తూ బేసిక్ మెడికల్ ప్రొవైడర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా మరియు రాష్ట్ర అనుభవ వైద్య సంఘాల సమాఖ్య (ఫెడరేషన్) రాష్ట్ర పోలిట్ బ్యూరో, రాష్ట్ర సమాచార, ప్రచార శాఖ కార్యదర్శిగా, రెడ్ క్రాస్ లైఫ్ మెంబర్ గా, సెయింట్ జాన్ అంబులెన్స్ లైఫ్ మెంబర్ గా, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్ అండ్ క్రైమ్ కంట్రోలు లైఫ్ మెంబర్ గా, నేషనల్ యాంటీ కరప్షన్ కమీషన్ లైఫ్ మెంబర్ గా, క్రైమ్ కంట్రోల్ ఫౌండేషన్ లైఫ్ మెంబెర్ గా మరియు మీడియా రంగంలో ఉంటూ అనేక సేవా కార్యమాలు చేస్తూ, అన్నవరం పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలతో పాటుగా వివిధ సేవా కర్యక్రమాలలో పాల్గొంటున్నందుకు 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యూఢిల్లీకి చెందిన ఉజ్వల్ భారత్ ఫౌండేషన్ వారు భారత్ రత్న ఐకాన్ అఫ్ ఇండియా అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా "భారత్ రత్న ఐకాన్ అఫ్ ఇండియా" అవార్డు గ్రహీత డాక్టర్ పదిలం బెన్నబాబు మాట్లాడుతూ తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన ఉజ్వల్ భారత్ ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ తనకు వచ్చిన ఈ అవార్డు తనకు మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు.

# యువగళానికి మూడేళ్లు-యువనేతా వర్ధిల్లు నూరేళ్లు -లోకేష్ కు కాలవ అభినందన

రాయదుర్గం

తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సరిగ్గా మూడేళ్ల కిందట చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకేయ చరిత్రను తిరగరాసిందని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు కొనియాడారు. యువగళం పాదయాత్ర మూడేళ్లు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఉదయం లోకేష్ బాబుకు కాలవ అభినందనలు తెలిపారు. ఒక అడుగుతో, ఒక్కరు ప్రారంభించిన యువగళం ప్రజాగళమై, ఒక ప్రభంజనాన్ని సృష్టించిందన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనను అంతం చేసేందుకు యువనేత పూరించిన సమర శంఖం ఓ అపూర్వ ఘట్టమన్నారు. 2024 ఎన్నికల్లో శత్రువుల కోటను బద్దలు కొట్టించి ప్రత్యర్థికి కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కనివ్వకుండా చేసిందన్నారు. కుప్పంలోని శ్రీ వరదరాజ స్వామి పాదాల చెంత ప్రారంభమై 226 రోజుల పాటు 3132 కిలోమీటర్లు కొనసాగడం అద్భుతమన్నారు. కోటిన్నర మంది కష్టసుఖాలు వింటూ, వారిలో ధైర్యం నింపుతూ, సాగిన పాదయాత్రను జగన్ రెడ్డి దుష్టపాలనపై లోకేష్ పూరించిన శంఖారావంగా ఆయన అభివర్ణించారు. అధికారంలోకొచ్చిన తరువాత పాదయాత్రలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న ఘనత లోకేష్ సొంతమన్నారు. ముఖ్యంగా యువతకు ఉద్యోగాల కల్పనలో భాగంగా భారీ పెట్టుబడులను లోకేష్ ఆకర్షిస్తున్న తీరు అందరినీ ఆశ్చర్యపరుస్తోందన్నారు. మాటల్లో ఖచ్చితత్వం, పాలనలో మునుపెన్నడూ చూడని వేగం వెరసి లోకేష్ మార్గం అనితరసాధ్యంగా సాగుతోందని కాలవ ప్రస్తుతించారు. భవిష్యత్తులో మరిన్ని అపురూప విజయాలు ఆయన ఖాతాలో వచ్చి చేరడం ఖాయమన్నారు.

# ఉత్తమ సేవలకు గుర్తింపు ప్రశంసా పత్రాలు.

## -ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి, ఎక్సైజ్ శాఖ సీఐ కూర్మా రావు.

చింతపల్లి :



విధినిర్వహణ లో ప్రజల కు ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఉన్నతాధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. చింతపల్లి మండలానికి సంబంధించి ఐసిడిఎస్ లో ఉత్తమ సేవలు అందించిన సిడిపిఓ శ్రీదేవికి కలెక్టర్ దినేష్ కుమార్ చేతులు మీదుగా, అదే క్రమంలో స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్ స్పెక్టర్ జె. కూర్మారావు ఎస్పీ అమిత్ బర్దర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పొందారు. ఈ సందర్భం గా వారు మాట్లాడు తూ తమ సేవ లను గుర్తించిన ప్రభుత్వం తమను మరింత ప్రోత్సహించేందుకు గణతంత్ర దినోత్సవంను పురస్కరించు కుని ప్రశంస పత్రాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. దీంతో తమ శాఖలలో మరింత ఉత్సాహం గా సేవలు అందించేందుకు ప్రోత్సాహం కల్పించినట్లు అయిందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు..

# ప్రక్రియ : వచన కవిత




**- శీర్షిక : "నా దేశం"**

భారతదేశం నా దేశం
భాగ్యవిధాతయే నా దేశం
ప్రపంచ పటమున సందేశం
ప్రవచించెనురా నా దేశం!

పుణ్యమూర్తులకు పురుడుపోసిన దేశం
త్యాగధనులు తారాడిన దేశం
దేశభక్తులకు నిలయమైన దేశం
విశ్వశాంతితో అలరాడిన నా దేశం!

బోసినవ్వుల బాపూ ఉదయించిన దేశం
శాంతిదూత నెహ్రూ పాలించిన దేశం
అహింసతో ఆంగ్లయులనెదిరించిన దేశం
సమతామమతలు వెల్లివిరిచిన నా దేశం!


మానవతే మతమని నమ్మిన దేశం
విభిన్న సంస్కృతుల సమ్మిళిత దేశం
ఐక్యతే బలమని చాటిన దేశం
వేదాలు వెలసిన వేదభూమి నా దేశం!

రచన : సాహితీ బంధువు, డాక్టర్ ఆళ్ల నాగేశ్వరరావు
(కమల శ్రీ)

తెనాలి, గుంటూరు జిల్లా
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము

చరవాణి : 7416638823

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు



శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ అమ్మవారి
9వ జాతర మహోత్సవములు-పెడపర్తి

ది. 31-01-2026 స్థిరవారం

భక్తులకు మనవి : మన పెడపర్తి గ్రామములో పురాతన కాలంగా చల్లని తల్లిగా భక్తులను పాలిస్తూ సకలకోరికలు సిద్ధింపజేయు అమృత వల్లి గ్రామ దేవత శ్రీ సత్తెమ్మ అమ్మవారి 9వ జాతర మహోత్స వమున అమ్మవారి మేలుకొలుపు చేసి గ్రామ సంరక్షణ విశ్వశాంతికై సకలజన పశు, పక్షి ఉద్ధారణకై వ్యవసాయ సంవృద్ధి వ్యాపారాభివృద్ధికై చిన్నారుల విద్యా వినయ గుణగణ సంపత్తికై సకల జన ఆరోగ్య సిద్ధికై సంకల్పించు అమ్మవారి జాతరమహోత్సవము పెద్దలచే నిర్ణయింపబడినది. గాన గ్రామ గ్రామేతర భక్తజనావళి అమ్మవారి జాతర మహోత్సవములో పాల్గొని అమ్మవారికి చలిమిడి పానకములు సమర్పించి అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించి అమ్మవారి దయకు పాత్రులు కాగోరుచున్నాము.

ది. 31-01-2026 స్థిరవారం ఉదయం 9 గంటలకు

సత్తెమ్మ తల్లి అమ్మవారిని మేలుకోలుపుట

అనంతరము అమ్మవారి సంబరం
గరగల ఊరేగింపు ఉత్సవం జరుగును.

ది. 01-02-2026 ఆదివారం "తీర్థం" మరియు
108 కలశలచే సువాసిని స్త్రీలచే అమ్మవారికి "అభిషేకము" జరుగును
అనంతరం ఉదయం 11 గంటల నుండి
గ్రామ గ్రామేతర భక్తులు గ్రామ పెద్దల సహాయసహకారముతో
"అన్న సమారాధన" జరుగును.
అనంతరం సాయంత్రం 7 గంటల నుండి
"పంబల వారిచే కథ" చెప్పబడును.

ది. 02-02-2026 సోమవారం ఉదయం
గ్రామంలో అమ్మవారికి "పొన్నులు" వేయబడును

అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లే

ఇట్లు
శ్రీశ్రీశ్రీ సత్తెమ్మతల్లి కమిటి
పెడపర్తి, అనపర్తి మండలం, తూ॥గో॥జిల్లా.

కుమారి ఫ్లెక్స్, రాయవరం, 08857235279

